క్లుప్తంగా

సీతారామస్వామి ఆలయంలో శాంతి కల్యాణోత్సవం


స్వామి, అమ్మవార్లకు తలంబ్రాలు పోస్తున్న దృశ్యం

భీమడోలు: గుండుగొలనులో దేవాదాయ ధర్మశాఖ పరిధిలో పురాతన సీతారామస్వామి ఆలయంలో శుక్రవారం శాంతి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండ గంగరాజ్‌కుమార్ పర్యవేక్షించారు. అర్చకుల ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భీమడోలు: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి అన్నారు. వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆగడాలలంకలో సచివాలయం వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్‌ఈడీ స్క్రీన్‌తో కూడిన ప్రచార రథంతో ప్రచారం చేశారు. గ్రామస్తులతో ఎంపీడీవో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పథకాలపై విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను అధికారులు, ప్రజలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భలే రాంబాబు, ఈవోఆర్‌డీ ఏ.సుందరి, ఐసీడీఎస్ పీవో విజయలక్ష్మీ, గ్రామకార్యదర్శి వి.మురళీమోహన్, బీజేపీ మండల ఇన్‌చార్జి ఎం.కృష్ణకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

దెందులూరు: గాలాయగూడెం సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు శుక్రవారం నాగులదేవునిపాడు చిలకావారి గృహసముదాయంలో వంద మంది వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్లు రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

దెందులూరు: గృహనిర్మాణ శాఖ ఇంజనీరింగ్ సిబ్బంది సంయుక్తంగా సమన్వయంగా కృషి చేసి జనవరి 30లోపు జగనన్న ఇళ్లను పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎస్.కృపావరం అన్నారు. శుక్రవారం దెందులూరు ఎంపీడీఓ కార్యాలయంలో దెందులూరు మండల గృహనిర్మాణ శాఖ ఏఈ, డీఈ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల ఏఈ కావ్య మాట్లాడుతూ మండలంలో 600 జగనన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడానికి జిల్లా అధికారులు లక్ష్యాలను నిర్దేశించారన్నారు. తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య, ఎంపీడీఓ భీమరాజు మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వ ప్రాధాన్యతను, ఉద్యోగులు అర్థం చేసుకోవాలన్నారు. ఉపాధి ఏపీఓ దశరదరామ్‌జీ, వైఎస్సార్ క్రాంతిపదం ఏపీఎం వేణుగోపాల్, ఆర్‌డబ్ల్యూఎస్‌ఏఈ రాజేంద్ర, అన్ని గ్రామాల అసిస్టెంట్లు, హౌసింగ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష

పెదవేగి : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని పెదవేగి ఎంపీడీవో జీఆర్ మనోజ్ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఉద్యోగులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగరాజు, ఏపీఎం శరత్, ఏపీవో హేమలత, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సమన్వయంగా కృషి చేయాలి

పెదపాడు: ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ రమాకాంత్ తెలిపారు. పెదపాడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, డ్వాక్రా సీఏలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీఈ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. ఎంపీడీవో ఎస్ సూర్యకుమార్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు యాక్షన్ ప్లాన్ అందించారు. ఏపీఎం దాసరి సుమలత, హౌసింగ్ ఏఈ చైతన్య, ఏపీఓ బాషా, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 'ఆడుదాం ఆంధ్ర'

భీమడోలు: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురంలో శుక్రవారం నిర్వహించిన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎంపీటీసీ గంటా శ్రీనివాసరావు, నాయకుడు పెద్దిరెడ్డి భోగయ్యల సొంత ఖర్చుతో క్రీడాకారులకు ఉచితంగా వాలీబాల్ కిట్‌ను అందించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్ హాజరయ్యారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు


గణపవరం: పిప్పర గ్రామానికి మంజూరైన పథకాల వివరాలు తెలిపే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు


ఉంగుటూరు: నారాయణపురంలో ప్రజలకు బ్రోచర్ అందజేస్తున్న మరడ మంగరావు తదితరులు

గణపవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభివృద్ధికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ ప్రజారంజకమైన పాలన అందిస్తున్న కారణంగానే మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణపవరం మండలం పిప్పరలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామానికి మంజూరైన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను తెలిపే శిలాఫలకం బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, సర్పంచ్ కాకర బేబీ, మండల ఉపాధ్యక్షురాలు నీతిపూడి వీరమ్మ, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, పార్టీ నాయకులు కాకర శ్యాంసన్, ఐ.ప్రకాష్‌రాజు, ఎం.ప్రసాదరాజు, ఐవిరాజు, నందివాడ కొండలరావు, వేగేశ్న చక్రం, బొంతు సత్యనారాయణ, మండల సచివాలయాల కన్వీనర్ మద్దాల రామకృష్ణ, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

పేదల కోసం సంక్షేమ పథకాల అమలు

ఉంగుటూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మరడ మంగరావు అన్నారు. శుక్రవారం నారాయణపురం సచివాలయ పరిధి– 2లో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి అడపా శ్రీను, మండల సచివాలయ పార్టీ కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, ఈవోపీఆర్డీ షంషుద్దీన్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పైడి అరుణకుమార్, ఎంపీటీసీ సభ్యుడు ఆరవెల్లి మహాలక్ష్మి దానయ్య, బండారు నాగరాజు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను ప్రజలంతా ఆశీర్వదించాలి

పెదపాడు: జగనన్నే మరలా సీఎం కావాలంటే మీరంతా ఆశీర్వదించాలని ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ తెలిపారు. పెదపాడు గ్రామ సచివాలయం -1 వద్ద పల్లె పిలుస్తోంది, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయం పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను తెలిపే సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. తొలుత పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ అక్కినేని రాజశేఖర్, మండల ఉపాధ్యక్షురాలు రెడ్డి స్వర్ణకుమారి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేనిగోపీ చంద్ర దుర్గాప్రసాద్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, స్థానిక నాయకులు కొత్తూరు విమలారావు, ఉపసర్పంచ్ చేపేని కృష్ణ, ఎంపీటీసీ కర్రె మరియమ్మ, గోకా శంకరరావు, సంగాపు తిరుపతిరావు, కొప్పుల రాంబాబు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం

నిడమర్రు: రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమన్యాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ అన్నారు. శుక్రవారం దేవరగోపవరం గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. దేవరగోపవరం సచివాలయం పరిధిలో నాలుగున్నరేళ్లుగా రూ.7 కోట్లు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసిందని జెడ్పీటీసీ కోడే కాశి తెలిపారు. దీనికి సంబంధించి వివరాలతో కూడిన సంక్షేమ బోర్డును సత్యకుమార్, కోడే కాశి స్థానిక వైసీపీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి తిరిగి గ్రామ అభివృద్ధికి సంబంధించిన బ్రోచర్స్‌ను సత్యకుమార్, కోడే కాశి పంపిణీ చేసి, కరపత్రాలు వివరించి రాత్రికి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ తుమ్మూరి వెంకట నారాయణమ్మ కృష్ణారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దిరాల బుజ్జి, ఉపసర్పంచ్ కందుల పాటి మహేష్, సచివాలయం కన్వీనర్ మద్దిపట్ల సుబ్బారావు, తుమ్మూరి శ్రీను, మద్దిరాల నాగసుబ్బరాజు, చోడగిరి నాగబాబు, మద్దిరాల పెద్దిరాజు, మద్దిరాల పండు, మద్దిపట్ల బాలాజీ, వంజరపు సత్యనారాయణ తదితరులున్నారు.

రాష్ట్ర సుస్థిరాభివృద్ధి సాధకుడు సీఎం జగన్

భీమడోలు: రాష్ట్ర సుస్థిరాభివృద్ధి సాధకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని భీమడోలు ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్ అన్నారు. పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురంలోని సచివాలయం వద్ద శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ వద్ద సంక్షేమ బోర్డును వారు ఆవిష్కరించారు. అనంతరం అక్కడ వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సభకు సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఎంసీ చైర్మన్ హాజరయ్యారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, జగన్‌సేవా దళ్ నియోజకవర్గ కన్వీనర్ తుమ్మగుంట రంగ, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, ఎంపీటీసీలు గంటా శ్రీనివాసరావు, బొల్లారపు జ్ఞానరమ్య పవన్, సయ్యద్ ఆజామ్, సచివాలయాల కన్వీనర్లు పి.ఇశ్రాయేలు, ముంగర సీతారామమ్మ, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు నల్లమిల్లి నాగరాజు, సీనియర్ నాయకులు పుప్పాల రామ్మోహనరావు, పెద్దిరెడ్డి భోగయ్య, చిన్నం మహేష్, మహిళలు పాల్గొన్నారు.


నిడమర్రు: దేవరగోపవరంలో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న సత్యకుమార్


పెదపాడు: గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ బోర్డును ప్రారంభిస్తున్న నాయకులు


భీమడోలు: ఎంఎంపురంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు

సీఎం జగన్ పాలనలోనే పేదలకు న్యాయం

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- డి.కె.వల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం


డి.కె.వల్లిలో వృద్ధురాలి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో పేదలకు నూరు శాతం న్యాయం జరిగిందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణపవరం మండలం డి.కుముదవల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటితలుపు తట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల ఆత్మబంధువుగా మారారని వాసుబాబు అన్నారు. వైఎస్ జగన్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని, ఆయన విజ్ఞప్తి చేశారు. జగన్‌ను గద్దె దింపడమే లక్ష్యంగా పచ్చమీడియా, పచ్చపార్టీ, దాని అనుబంధ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. గత నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందించిన పథకాలను వివరించి బ్రోచర్లు అందజేశారు. ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ దేవారపు సోమలక్ష్మి బాబులు, సర్పంచ్ తూము వీరవేణి నాగరాజు, ఎంపీటీసీ సభ్యురాలు వడ్డి సీతామహాలక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, గ్రామ పార్టీ అధ్యక్షుడు పంపన రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, పార్టీ నాయకులు వడ్డి ఉమ, ముసలయ్య పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

దెందులూరు: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొంది సద్వినియోగం చేసుకోవాలని స్వచ్ఛంద సేవా సంస్థ బీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నాగులదేవునిపాడులోని బీఎస్ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఓటుహక్కుపై అవగాహన సమావేశం నిర్వహించారు. సంస్థ ఉపాధ్యక్షుడు సొంగా సోమయ్య, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు అన్నారు.

ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

దెందులూరు: భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దెందులూరు నియోజకవర్గంలో ఈ నెల 2, 3 తేదీల్లో ఈఆర్వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్టు దెందులూరు తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య అన్నారు.

ఓటు బలమైన ఆయుధం

పెదవేగి : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరి చేతిలో బలమైన ఆయుధమని దెందులూరు నియోజకవర్గ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జీవీవీ సత్యనారాయణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం పెదవేగి మండలంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎన్నికలకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో జీఆర్ మనోజ్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, యువత పాల్గొన్నారు

జాతీయస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు ఎంపిక


విద్యార్థులను కైకరం హైస్కూల్లో సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఉంగుటూరు: జాతీయస్థాయికి సైన్స్ ఫెయిర్‌కు కైకరం హైస్కూలు విద్యార్థులు ఎంపికయ్యారు. వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో రాష్ట్రస్థాయిలో నవంబరు 29, 30 తేదీల్లో నిర్వహించిన ప్రదర్శనలలో వారు ప్రతిభ చూపారు. 26 జిల్లాల నుంచి 186 ప్రాజెక్టులు ప్రదర్శించగా, 17 ప్రాజెక్టులు జాతీయస్థాయికి ఎంపికయ్యాయి. ఏలూరు జిల్లా నుంచి కై కరం హైస్కూలు విద్యార్థులు నెరుసు కుసుమలత, రామ్‌చరణసాయి తయారు చేసిన తాటి చెట్టులో తోట ఒక భవిష్యత్–నూతన వ్యవసాయ విధానం నమూనా జాతీయస్థాయికి ఎంపికైంది. విద్యార్థులకు గైడుగా కునాతి జాన్ మాస్టారు వ్యవహరించారు. కైకరం హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రసాదరావు, శ్రీరామ్, శ్రీనివాసరావు, బేబీ రాణి, సీతారాములు అభినందించారు.

ఓటరు జాబితా పరిశీలించుకోండి

ఉంగుటూరు: జనవరి 5న ఓటర్ల తుది జాబితా వెలువడనున్న నేపథ్యంలో ఓటరు జాబితాను ప్రతి ఒక్కరూ పరిశీలించుకుని మార్పులు, చేర్పులు అవసరమైతే శనివారం, ఆదివారం బీఎల్వోలకు దరకాస్తు చేసుకోవాలని తహసీల్దారు వెంకటరమణ తెలిపారు. ఈనెల 2, 3న ఈ ప్రక్రియం పోలింగు కేంద్రాల వద్ద ఉదయం నుంచి సాయంత్ర వరకు నిర్వహించనున్నట్టు ఆయన వివరించారు.

విభిన్న ప్రతిభావంతులకు పింఛన్ అందజేత



శ్రీరామవరంలో అంధుడు తట్టుకూరి జోజికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ కొత్తపల్లి రమణ, అక్కిరెడ్డిగూడెంలో డయాలసిస్ బాధితుడికి భీమడోలు వెంకటేశ్వరరావుకు పింఛను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

దెందులూరు: మండలంలో శుక్రవారం గ్రామగ్రామాన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. వలంటీర్లు ఉదయం 5.30 గంటలకే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను నగదును లబ్ధిదారులకు అందజేశారు. శ్రీరామవరంలో అంధుడు తట్టుకూరి జోజికి పింఛను వలంటీర్ కొత్తపల్లి రమణ అందజేశారు. గాలాయగూడెం పంచాయతీలో అక్కిరెడ్డిగూడెంలో డయాలసిస్ బాధితుడు భీమడోలు వెంకటేశ్వరరావుకు రూ.10 వేలు పింఛను నగదును సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ వెంకటేష్, వార్డు సభ్యులు కొత్తపల్లి హేమలత పాల్గొన్నారు.

7న మాదిగల సామాజిక న్యాయ మహాసభ

పెదపాడు: ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్ కులాల్లో అత్యధికంగా ఉన్న మాదిగలకు రాబోయే ఎన్నికల్లో చట్టసభల్లో ఎంపీ, ఎమ్మెల్యే సమాన అవకాశాలు ఇవ్వాలని ఆ సామాజికవర్గ నేత మాజీ ఎంపీపీ నిమ్మకూరి కిరణ్‌కుమార్, సర్పంచ్ చోడగిరి రామకృష్ణ తెలిపారు. పెదపాడు మండలంలోని ఏపూరులో శుక్రవారం మాదిగల సామాజిక న్యాయ మహాసభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈనెల 7న విజయవాడలోని అనుమోలు గార్డెన్స్‌లో నిర్వహించనున్న మాదిగల సామాజిక న్యాయ మహాసభను విజయవంతం చేయాలన్నారు.

హెచ్‌ఐవీ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి


నారాయణపురం కళాశాల విద్యార్థులతో కలిసి అధికారుల ర్యాలీ


దెందులూరు నర్సింగ్ కళాశాలలో రెడ్ రిబ్బన్ ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

గణపవరం: ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారి పులపర్తి సంతోష్ పిలుపు ఇచ్చారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గణపవరం, పిప్పర పీహెచ్‌సీలు, మండల పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు కిరణ్మయి, ప్రియాంక, మండల పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణమూర్తి, జిల్లా పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు ఏఆర్‌కే పరమేశ్వర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

పెదవేగి : ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పెదవేగి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ మాధవి సూచించారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్‌ను తరిమి కొడదాం

భీమడోలు: ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలని భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సునీత అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భీమడోలులోని శ్రీవేంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. తొలుత అక్కడ వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం మానవహారం ఏర్పాటు చేసారు. గుండుగొలను పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీ, ప్రదర్శన చేసారు. ఈ ర్యాలీని హెచ్‌ఎం బి.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సలర్ సింహాద్రి, వైద్యులు శ్వేతా, అరుణ, అశ్వినీ, అపర్ణ, ఆంజనేయులు, రేష్మి, ప్రిన్సిపల్ బొమ్ము రవికుమార్, శానిటేషన్ సూపర్‌వైజర్ ప్రభాకరరావు, లెఫ్టినెంట్ కె.శివశంకర్, అధ్యాపకులు శశికాంత్, ధనరాజ్, రామకృష్ణ, టీబీ అధికారి మనోజ్ వసంత్, సిబ్బంది మురళీ పాల్గొన్నారు.

నారాయణపురంలో ర్యాలీ

ఉంగుటూరు: ఎయిడ్స్ వ్యాధిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం చేబ్రోలులో ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా యూత్ సభ్యులు, ఎస్ఏఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. చేబ్రోలు పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. డాక్టరు సుబ్బరాజువర్మ, డా. శ్రావణరెడ్డి, హెల్త్ సూపర్ వైజరు వీవీ నాగలక్ష్మి, ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరరావు, సీహెచ్‌వో యు.రత్నరాజ్యం పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాలలో ఎయిడ్స్ దినోత్సవం

దెందులూరు: ప్రతి ఒక్కరూ హెచ్‌ఐవీని నిర్లక్ష్యం చేయరాదని, వ్యాధిపై మరింత అవగాహన పెంపొందించుకుని చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని దెందులూరు నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. దెందులూరు నర్సింగ్ కళాశాలలో శుక్రవారం హెచ్‌ఐవీ నివారణ దినోత్సవం నిర్వహించారు. కళాశాల నర్సింగ్ విద్యార్థులు ఎరుపు దుస్తులు ధరించి రెడ్ రిబ్బన్ ఆకారంలో నిలుచుని అవగాహన కల్పించారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.